## అలరించిన సంయుక్త నృత్యకళానిలయం చిన్నారులు



**కావలిరూరల్, మార్చి1 ప్రభాతవార్త** పాత వూరులోని శ్రీదుర్గాభ్రమరాంబసమేత మల్లేశ్వర స్వామి కావలి శివాలయం దేవస్థానంనందు మహాశివరాత్రి కుంభమాస తిరునాళ్ల సందర్భంగా శ్రీశివగా మినిసమేత ఆనంద నటరాజస్వా మి వారి సాంస్కృతిక సేవాసంఘంవారు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్ర మాల్లో శివాలయం ప్రధానఅర్చకులు శశిధర్‌గురుకుల్ సహకారంతో శుక్రవారంరాత్రి కావలిపట్టణానికి చెందిన సం యుక్త నృత్యకళానిలయం నాట్యగురువు గంగపట్నం లిఖిత వారి శిష్యులు నృత్యప్రదర్శనచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా ప్రదర్శించిన శ్రీ శివ పార్వతుల కళ్యాణం నృత్యరూపకం ప్రదర్శన చూ పరులను విశేషంగా ఆకట్టుకోవడం జరిగింది. నృత్యప్రదర్శనచేసిన చిన్నారులకు ప్రధానఅర్చకులు శశిధర్‌గు రుకుల్ బహుమతులు ప్రధానంచేయడం జరిగింది. ఈ సందర్భంగా సంయుక్త నృత్యాకళానిలయం నాట్య గురువు గంగపట్నం లిఖిత మాట్లాడారు. తమకు ఈ అవకాశాన్ని కల్పించిన శశిధర్‌గురుకుల్‌కు ధన్యవాదాలు తెలియచేస్తున్నామని తెలిపారు. అంతరించిపోతున్న కళలను బ్రతికిస్తున్న పిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామన్నారు. ఈశివపార్వతుల కళ్యాణం నృత్యరూపకంలో కొంతమంది సంయు క్తసేవాసంస్థ రక్షణలో ఉన్న పిల్లలుకూడా ఉన్నారని తెలియ చేశారు. వారిలో కొంతమందికి మేకప్ ఖర్చుల నిమిత్తం 4వేలరూపాయలు నగదును అందచేసిన విశ్రాంత బ్యాంక్‌ఆఫ్ఇండియా చీఫ్‌మేనేజర్ ఎం.చంద్ర శేఖర్‌కు ధన్యవాదాలు తెలియచేస్తున్నామన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, మార్చి 1 ప్రభాతవార్త** : కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో శనివారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగానిర్వహించారు. ఈ కార్య క్రమానికి ఉభయకర్తలుగా నెల్లూరు ధనుంజయరెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకిషోర్ స్వామి, ఫణీంద్ర స్వామి, భక్తులు ఉన్నారు.

## టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, మార్చి 1 ప్రభాతవార్త** : జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం ద్వారా మార్చి 1వ తేది నుంచి 30వ తేది వరకు కోవూరు పశు సంవర్ధక శాఖ సబ్ డివిజన్ పరిధిలోని కోవూరు, విడవలూరు మండలాల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ఉంటుందని, దీనిని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య తెలిపారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాలలో ఈ గాలికుంటు నివారణ టీకాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు నెలలు వయస్సు పైన ఉన్న పశువులకు ఈ గాలికుంటు వ్యాధి రాకుండా టీకాలను వేయడం జరుగుతుందని, దీనిని పాడి రైతులు ఉపయోగించుకోవాలన్నారు. కోవూరు మండలానికి సంబంధించి 7700 డోసులు , విడవలూరు మండలానికి సంబంధించి 9000 డోసులు సిద్దంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పశు సహాయకులు , పాడి రైతులు , సిబ్బంది ఉన్నారు.

## వ్యాక్సినేషన్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, మార్చి 1 ప్రభాతవార్త** : జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం ద్వారా మార్చి 1వ తేది నుంచి 30వ తేది వరకు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని దీనిని పాడి రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ నాగమణి అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలో ఈ గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సీజన్‌లో వచ్చే వ్యాధులపై పాడి రైతులు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నార. పశు సంవర్ధక శాఖ ద్వారా వచ్చే పథకాలను వినియోగించుకోవాలన్నారు. ప్రస్తుతం చేపడుతున్న సర్వే కార్యక్రమానికి పాడి రైతులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ ప్రీతి, పశు సహాయకులు అమానుల్లాఖాన్, పాడి రైతులు ఉన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ మొదటి సంవత్సరం ప్రారంభం





**కోవూరు, మార్చి 1 ప్రభాతవార్త** : కోవూరు మండలంలోని రెండు ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల్లో శనివారం ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. మొత్తం పరీక్షకు 430 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా.. 420 మంది విద్యార్థులు హాజరై 10 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని పరీక్షా నిర్వాహకులు తెలిపారు. శనివారం ఉదయమే పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు వచ్చి నోటీస్ బోర్డులో తమ నెంబర్ ఏ కేంద్రంలో ఉందో చూసుకునేందుకు ఆరాట పొడ్డరు. ఈ కేంద్రం పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ట్రైనీ డీఎస్పీ శివప్రియ కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు చేపట్టారు.

## జ్ఞానజ్యోతి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, మార్చి 1 ప్రభాతవార్త** : జిల్లా వ్యాప్తం గా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లోని కార్యకర్తలకు గ త నెలలో జ్ఞానజ్యోతి శిక్షణా తరగతులను నిర్వ హించడం జరిగిందని, ఈ శిక్షణలోని అంశాలను ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త కేంద్రాల్లో అమలు చేసే లా దృష్టిపెట్టాలని ఐసీడీఎస్ ప్రాజెక్టుడైరెక్టర్ సీహెచ్ సుశీలాదేవిఅన్నారు.కోవూరులోని పెళ్లకూరు కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని శనివారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు కేంద్రాల నిర్వహణ, తదితర అంశాలపై ఇచ్చిన శిక్షణ ఎంతో ఉపయోగకరమన్నారు. ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త కేంద్రాలను ఆదర్శంగా తీర్చిదిద్దబమే కాకుండా ప్రతి కేంద్రంలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా దృష్టి పెట్టాలన్నారు. కేంద్రాల పరిధిలోని బాలింతలకు గర్భవతులకు పౌష్టికాహారంపై మరింత అవగాహన కల్పించాలన్నారు. రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.సీడీపీ వో జ్యోతి , ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక, అంగన్‌వాడీ కార్యకర్త ముత్యాలమ్మ, తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి స్పెల్ బీ పరీక్షకు ఎన్ఎల్ఎఫ్ విద్యార్థి



**కోవూరు, మార్చి 1 ప్రభాతవార్త** : కోవూరులోని కోనమ్మతోటలో ఉన్న న్యూ లిటిల్ ఫ్లవర్ ఆంగ్ల మా ధ్యమ పాఠశాలకు చెందిన మూడవ తరగతి విద్యార్థి నందనశ్రీ స్పెల్లింగ్ బీ కేటగిరి -1 విభాగంలో జోనల్ స్థా యిలో అత్యంత ప్రతిభ కనబరిచి ఆదివారం రాష్ట్రస్థాయిలో హైదరాబా ద్‌లో జరిగే స్పెల్ బీ పోటీలకు ఎం పికయ్యారు. ఈ మేరకు శనివారం పాఠశాలలో నందనశ్రీని పాఠశాల కరస్పాండెంట్ వై. నందకిషోర్ ప్రత్యేకంగా అభినందించారు. తమ పాఠ శాలలోని విద్యార్థులకు కేవలం చదువే కాకుం డా వారిలో దాగి ఉన్న నైపుణ్యాలను మరింత వెలికి తీసేలా దృష్టి పెడుతున్నామన్నారు. గత సంవత్స రం పదవ తరగతిలో తమ విద్యార్థులు నూరుశాతం ఫలితాలు సాధించి తమ పాఠశాల పేరు ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేశారన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా తమ విద్యార్థిని ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నందనశ్రీని డైరెక్టర్ వై. అనిత ప్రత్యేకంగా అభినందించారు.

## భారతీయ సాంస్కృతి సాంప్రదాయాల్లో మహిళలకు ఉన్నతస్థానం



**కోవూరు, మార్చి 1 ప్రభాతవార్త** : భారతీయ సంస్కృతి సాంప్రదా యాల్లో మహిళలకు సముచిత స్థానం ఇవ్వడం జరుగుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు సోదరీసోదర భావంతో మెలగాలని ట్రైనీ డీఎస్పీ శివప్రియ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం లైంగిక వేధింపుల చట్టం 2013పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థినులను వేధింపుల గురి చేసే కార్యక్రమానికి పుల్‌స్టాప్ పెట్టాలన్నారు. సత్ప్రవర్తన, మంచి లక్షణాలను అలవరుచుకుని చదువుపై దఋష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. లైంగిక వేధింపులకు గురి చేస్తున్న విద్యార్థులకు చట్టపరమైన శిక్షలు ఉంటాయన్నారు. డాక్టర్ ఆలూరు సాహిత్య మాట్లాడుతూ విద్యార్థులు సోదరీమణుల యొక్క సమస్యలను సానుకూల దృక్పదంతో అవగాహన చేసుకుని పరిష్కార మార్గాలను అన్వేషించాలన్నారు. న్యాయవాది దీప్తి లక్ష్మి మాట్లాడుతూ ఎక్కడ స్త్రీలు గౌరవింపబడతారో అక్కడ దేవతలు కొలువుదీరి ఉంటారన్నారు. భారతదేశం చరిత్రలో చత్రపతి శివాజీ తన చేతిలో ఓడిపోయిన శత్రురాజుల భార్యలను తన ఆడపడుచులుగా భావించి గౌరవించేవారన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ఇన్‌చార్జి డాక్టర్ విజయ, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ పలు సూచనలు చేశారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మురళీకృష్ణ, విభాగాధిపతులు, విద్యార్థులు ఉన్నారు.

## ఇష్టపడి చదివితే ఫలితాలు మీ వెంటే



**కోవూరు, మార్చి 1 ప్రభాతవార్త** : పదవ తరగతి అనేది విద్యార్థి జీవితానికి పునాది వంటిదని, ఈ దశలోనే విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఫలితాలు మీ వెంట ఉంటాయని మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి తెలిపారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో శనివారం ఈ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 225 మంది పదవ తరగతి విద్యార్థినులకు తన సొంత నిధులు 25 వేలు వెచ్చించి పరీక్షకు సంబంధించిన మెటీరియల్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ శాఖలో ఉన్నత స్థానంలో ఉన్న అధికారులందరూ గతంలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారే అని, అటువంటి వారిని ఆదకర్శంగా తీసుకుని ఒక లక్ష్యాన్ని ఎంచుకుని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా దానిని సాధించే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఎంపీడీవో శ్రీహరిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోనే కాకుండా జిల్లాలోనే ఈ పాఠశాలకు మంచి గుర్తింపు ఉందని, దానిని నిలబెట్టేలా విద్యార్థులు నూరుశాతం ఫలితాలు సాధించాలన్నారు. పచ్చిపాల రామనాథమ్మ ఎడ్యుకేషనల్ అకాడమి నిర్వాహకులు ఈ పాఠశాల విద్యార్థులు 590 మార్కులు సాధిస్తే ఎంతమందికైనా ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఇస్తానని ప్రకటించారని, దానిని సాధించాలనే తపన ప్రతి విద్యార్థిలో ఉండాలన్నారు. ఎంపీపీ టి. పార్వతి ఈ పాఠశాల విద్యార్థినుల పట్ల ఉన్న ప్రత్యేక అభిమానంతో గత రెండు సంవత్సరాలుగా పరీక్షా మెటీరియల్స్ అందజేస్తున్నారని, దాత ఇచ్చిన ఈ సౌకర్యాలకు ప్రతి ఉపకారం చేయాల్సిన బాధ్యతపై ప్రతి విద్యార్థిపై ఉందన్నారు. ఉన్న ఈ కొద్ది రోజులు వేరే విషయాల జోలికి వెళ్లకుండా కేవలం ఉపాధ్యాయులు చెప్పే విషయాలను ఆకళింపు చేసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీరాణి, గీతామాధురి, పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులకు పరీక్షా మెటీరియల్స్ పంపిణీ చేశారు.

## మానవత్వం చాటుకున్న ఆటో డ్రైవర్ కుమార్



**కోవూరు, మార్చి 1 ప్రభాతవార్త** : వాస్తవంగా ఆటోలో ఎవరైనా వస్తువులు మర్చిపోతే వాటిని తిరిగి సంబంధిత ప్యాసింజర్ కుఅప్పజెప్పడం అనేది ఎప్పుడో ఒకప్పుడు చూస్తామే తప్ప వాస్తవంగా అది ఎప్పటికీ జరగదు. కానీ అటువంటి సంఘటన కోవూరులో శనివారం చోటు చేసుకుంది. కోవూరు లోని సాయిబాబా గుడి సమీపంలో ఆటో డ్రైవర్‌గా ఉంటున్న కుమార్ శనివారం ఉదయం తన ఆటోలో సాయి చంద్ హైద రాబాద్ నుంచి బస్సులో దిగి సాలు చింతల్ సెంటర్ దగ్గరకువెళ్లేందుకు కుమార్ ఆటోలో ఎక్కాడు తీరా అతను సెంటర్లో దిగిన తర్వాత తన లగేజ్ బ్యాగ్‌ను మరిచిపోయి వెళ్లిపోయాడు దీంతో కుమార్ నిజా యితీగా ఆ బ్యాగ్ ను తీసుకువచ్చి కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ కు అందజేశాడు. ఆ లగేజ్ బ్యాగ్ లో ఇంటికి సంబంధించిన విలువైన డాక్యుమెంట్స్ విలువైన వాచీలు వెండి వస్తువులు ఉండడం గమనార్హం ఈ మేరకు సాయి చందు ను పిలిపించి లగేజ్ బ్యాగ్ ను ఎస్ఐ అందజేశారు. ఎస్సై మాట్లాడుతూ ఆటో డ్రైవర్ లు అంతా కుమార్ లాగా నిజాయితీగా ఉండాలని సూచించారు ఈ సందర్భంగా కుమార్ ను ఎస్ఐ ప్రత్యేకంగా అభినందించారు

## మా భూముల జోలికి రావద్దు



**ఉలవపాడు, మార్చి 1, ప్రభాతవార్త** 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రభుత్వం వారు భూ సేకరణ కార్యక్రమం చేపడుతున్న సందర్భంగా చేవూరు, చెన్నాయిపాలెం, రామాయపట్నం తదితర గ్రామాలను ఆల్చూరి కృష్టారెడ్డి, కుంకాల రామసుబ్బారెడ్డి, వాక రాజశేఖర్‌రెడ్డి, పున్నేపల్లి చిన్నయ్య, కరేటి గోపాల్, కుంటి బ్రహ్మారెడ్డి రైతు బృందంతో గ్రామాలలో పర్యటించి రైతులతో మాట్లాడటం జరిగింది. భారత్ పెట్రోలియం, సోలార్ కంపెనీల కొరకు ఆగ మేఘాల మీద భూముల సర్వే నిర్వహిస్తున్న తీరును ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని శ్రీనివాసులు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. చెన్నాయిపాలెం గ్రామంలో రైతులు ఐక్యమత్యంతో ఎట్టి పరిస్థితులలో భూములను ఇవ్వరాదని తీర్మాణం చేసుకున్న విషయం హర్షించదగినదని అలాగే గతంలో రామాయపట్నం ఓడరేవు కొరకు రాజకీయ నాయకుల మాయ మాటలు నమ్మి మోసపోయామని ప్రజలు ఆవేదన వ్యక్తపరిచారని అలాగే రావూరు గ్రామంలో ప్రజలు గత రెండు సంవత్సరాల నుండి కోర్టులో పోరాడుతున్న సందర్భంగా ఇటీవల కాలంలో డీకే భూములను అటువంటి రైతులతో రెవెన్యూ అధికారులు మాయమాటలు చెప్పి భూములు తీసుకోవాలని ప్రయత్నం చేస్తున్నారని గత వారం రోజుల క్రితం రెవెన్యూ అదికారులు స్థానిక ఎమ్మెల్యే రావూరు గ్రామానికి వచ్చి గ్రామ సభ నిర్వహించి ఎకరాకు 16 లక్షలు ఇస్తాము భూమిని ఇవ్వమని అడగగా రైతులు వ్యతిరేకించారని శ్రీనివాసులు తెలిపారు. 15 గ్రామాల రైతుల మధ్య ఐక్యమత్యం లేకుండా చేసేందుకు రెవెన్యూ అధికారులు చాకచక్యంగా రైతులను మోసం చేసేందుకు ప్రయత్నించడం దారుణమని అన్నారు. త్వరలో రైతులు భారీగా సభల ద్వారా నిరసనను తెలియజేసేందుకు సిద్ధమవుతున్నారని శ్రీనివాసులు తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా దర్శి ప్రాంతంలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూమి నిరుపయోగంగా ఉండగా అలాంటి ప్రాంతంలో ఇలాంటి భారీ పరిశ్రమలను అక్కడ నిర్మించకుండా పచ్చని పంట పొలాల ప్రాంతంలో నిర్మించే ప్రయత్నం చేయటం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. త్వరలో ప్రధానమంత్రిని కలిసి దర్శి లాంటి ప్రాంతంలో ఈ పరిశ్రమ నిర్మించాలని మా భూములు జోలికి రావద్దని వినతిపత్రం సమర్పించబోతున్నామని శ్రీనివాసులు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఎంపీ అప్పలనాయుడు ప్రత్యేక పూజలు



**వరికుంటపాడు, మార్చి 1, ప్రభాతవార్త** వరికుంటపాడు మండల కేంద్రంలోని వైకుంఠపురం గ్రామంలో వెలసి ఉన్నటు వంటి శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ ధర్మకర్త పెంద్యాల సూర్యనారాయణ ఆలయ అర్చ కులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు గోత్రనామాలతో పూజలు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. అనంతరం ఆలయ ధర్మకర్త పెం ద్యాల సూర్యనారాయణ, ఎంపీ అప్పలనాయుడుకు, నర్రవాడ జియో పెట్రోల్ బంకు ఎండి కొప్పల్లి సురేష్ లను శాలువా, శ్రీ వెంకటేశ్వరస్వామి చిత్రపటంతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపీ అప్పల నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో హాయిగా జీవించాలని కూటమి ప్రభుత్వం చేపడుతున్నటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. శుక్రవారం అసెంబ్లీలో పెట్టినటువంటి బడ్జెట్ ఎంతో అద్భు తంగా ఉందని ఆ బడ్జెట్‌తో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. వారి వెంట కొప్పల్లి గురుస్వామి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లను పంపిణిచేసిన ఎమ్మెల్యే



**కావలి, మార్చి1 ప్రభాతవార్త** ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లను కావలి ఎమ్మెల్యే శనివారం లబ్ధిదారులకు అంద చేశారు. ప్రతినెలా పంపిణి చేస్తున్న ఈ పింఛన్లను అంద చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కావలి నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయమన్నారు. నియోజకవర్గానికి కాపలాకాయడమే తన లక్ష్యమన్నారు. ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా అండగాఉంటానన్నారు.ఎంపీడీవో శ్రీదేవి, చింతం బాబుల్‌రెడ్డి, టిడిపినేతలు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు

## ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోండి



**వరికుంటపాడు, మార్చి 1, ప్రభాతవార్త** జాతీయఉపాధిహామీ పథకంలోజాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని ఈవో ఆర్డీ నాగూర్‌వలి అన్నారు. శనివారం మండలంలోని తూర్పు కొండారెడ్డి పల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను ఈవోఆర్డీ నాగూర్ వలి తనిఖీ చేసి, మస్టర్లను పరిశీలించారు. పనికి తగ్గ వేతనం అందుతుంది కాబట్టి కొలతల ప్రకారం పనులు చేయాలని కూలీలకు ఆయన సూచించారు. పంచాయతీ కార్యదర్శి బద్దిపూడి హరి, ఫీల్డ్ అసిస్టెంట్ వై.భాస్కర్, వీఆర్వోఆదినారాయణ,సర్వేయర్ పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

## వందశాతం ఉత్తీర్ణత సాధించండి



**వరికుంటపాడు, మార్చి 1, ప్రభాతవార్త** త్వరలో జరగనున్న పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని కందుకూరు ఉప విద్యాశాఖాధికారి పి.పెంచల నరసింహారావు అన్నారు. శనివారం వరికుంటపాడు ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేసి పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. 100 రోజుల విద్యా ప్రణాళికపై ఉపాధ్యాయులతో చర్చించారు. ప్రతి విద్యార్థి ఎలాంటి ఆందోళనకు గురి కాకుండా పదో తరగతి పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల అభివృద్ధిలో భాగం అయిన తెలుగు ఉపాధ్యాయురాలు సుభ్రతను అభినందించారు. ఎంఈఓ-2 రమణయ్య, ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు మౌలాలి, తిమ్మారెడ్డిపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.మాలకొండయ్య పాల్గొన్నారు.

## జెంఎన్‌టి స్కూల్లో సరస్వతీదేవి పూజ



**అనంతసాగరం, మార్చి1, ప్రభాతవార్త:** మండల కేంద్రమై అనంతసాగరంలోని జెఎన్‌టి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో శనివారం సరస్వతీ పూజ కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులు సరస్వతీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాఠశాలలో సుమారు 5లక్షల రూపాయలు తన సొంత నిధులు వె చ్చించి స్టేజ్ నిర్మాణానికి కృషి చేసిన ఉపాధ్యా యుడు మెట్టుకూరు సుబ్బారెడ్డికి పాఠశాల సిబ్బంది శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహజంచారు. ఈకార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కరటంపాడులో ఎస్‌డబ్ల్యుపిసిలో శిక్షణా తరగతులు



**ఆత్మకూరు, మార్చి1, ప్రభాతవార్త:** మండలంలోని కరటంపాడు ఎస్‌డబ్ల్యుపిసి షెడ్‌లో ఎల్‌టిసి కేంద్రంలో మండల అభివృద్ధి అధికారి పి.ఐజాక్‌ప్రవీణ్ ఆధ్వర్యంలో శనివారం ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను అన్ని గ్రామ పంచా యతీల్లో నిర్వహించడానికి అవగాహన కల్పిం చేందుకు ఎస్‌డబ్ల్యుపిసిలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. గ్రీన్ అంబాసిడర్‌ల ద్వారా ప్రతి ఇంటి నుండి తడి చెత్తను, పొడిచెత్తను విడివిడిగా సేకరించి ఎస్‌డబ్ల్యుపిసి కేంద్రాలకు తరలించి వాన పాముల ద్వారా వర్మికంపోస్ట్‌ను తయారు చేయాలని దీని వలన గ్రామాల్లో ని వ్యర్థాలుతరలింపబడి గ్రా మాలు పరిశుభ్రంగా ఉంటాయన్నారు. ఈ వ్యర్థాలను సేంద్రీయ ఎరువుగామార్చడం వలన గ్రామాలకు ఆదా యం చేకూరడంతో పాటుగా నాణ్యమైన పంట పండించడానికి వీలవుతుందన్నారు. కావున అన్ని పం చాయతీల్లో ఎస్‌డబ్ల్యుపిసికేంద్రాలను నిర్వహించాలన్నారు. స్థానిక సర్పంచ్ పి.రేవతి, ట్రైనర్ ఎం.కృష్ణ, మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు, గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డ్సు పాల్గొన్నారు.

## రంజాన్ ఉపవాస దీక్షల ప్రారంభోత్సవ శుభాకాంక్షలు : మాజీ ఎమ్మెల్యే



**ఆత్మకూరు, మార్చి1, ప్రభాతవార్త:** ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ పర్వదినం సందర్భంగా నెలవంక దర్శనం కావడంతో ప్రారంభించే ఉపవాస దీక్షలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటివిక్రమ్‌రెడ్డి తెలిపారు. పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ఉపవాసదీక్షలకు ఉపక్రమించే ముస్లిం సోదరులకు రంజాన్ నెల ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. క్రమశిక్షణ, ధాతృత్వం, ధార్మిక చింతనల కలయిక పవిత్ర రంజాన్ మాసమని అల్లాహ్ అనుగ్రహం అందరిపై ఎల్లవేళలా ఉండాలని, జీవితాన్ని సుఖసంతోషాలతో గడపాలని కోరుకుంటున్నామన్నారు.

## ఆత్మకూరు భేటి బచావో - భేటి పడావో ర్యాలీ



**ఆత్మకూరు, మార్చి1, ప్రభాతవార్త:** ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి పి.సునీలత ఆధ్వర్యంలో శని వారం భేటి బచావో-భేటి పడావో ర్యాలీని విద్యార్థులతో నిర్వహించారు. మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు, బాలికల కోసంహక్కులు, సమా నత్వం, సాధికారత అనే అంశాలపై మహిళాది నోత్సవం సందర్భంగా కార్య క్రమాలను నిర్వహిం చాలని అందులో భాగంగా మొదటి రోజు ర్యాలీ నిర్వహించామన్నారు. ఆడ పిల్లల పేరుతో మొక్కలను నాటారు. ఆత్మకూరు సెక్టార్ సూపర్‌వైజర్ ఎం.రత్నమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



**సైదాపురం, మార్చి 1, ప్రభాతవార్త** మం డలంలో అర్హులైన లబ్దిదారులకు మండల స్థాయి అధికారులు, సచి వాలయ సిబ్బంది శనివారం ఎన్టీఆర్‌భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. వేముల చేడు, పాలూరు, అనం తమడు గు గ్రామాల్లో ఎంపీడీఓ పురు షొత్తం శివకుమా ర్, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి లబ్దిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మండలంలో 7019 మంది లబ్దిదారులకు పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. 95 శాతం ఈ ప్రక్రియ పూర్తి చేశామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కీర్తిపాటి రాజశేఖర్‌రాజు, టీడీపీ సీనియర్ నాయకులు కేపీ రాజు, దామోదర్ నాయుడు, మునెయ్యానాయుడు, పంచాయతీ కార్యదర్శి కుమార స్వామి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తాం



**వింజమూరు, మార్చి 1, ప్రభాతవార్త** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శని వారం మాదిగ అమర వీరుల దినోత్సవం స్థానిక బంగ్లా సెంటర్‌ల ఎంఎస్పీ మండలఇన్‌ఛార్జ్ గోచిపాతల ఆనంద్ మాదిగ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎం ఎస్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అం బేద్కర్ మాదిగ పాల్గొని ముందుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ముందుగా పూలమాలలు వేసి, అనంతరం మాదిగ అమరవీరుల చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ, మంద సుజాత మాదిగ మాట్లాడుతూ ముప్పై ఏళ్ల పోరాట ఫలితంతో మాదిగ అమరులు వారి ప్రాణాలను త్యాగం చేస్తూ నేడు వర్గీకరణ సాధించామని అశువులు బాసిన మాదిగ అమరవీరుల ఆశయ సాధన కోసం నిరంతరం ఎమ్మా ర్పీఎస్ ఎంఎస్పీ నేతలు ముందుకు సాగుతున్నారని ఏబీసీడీ వర్గీకరణ భవిష్యత్ తరాల తలరాతలు మారు స్తుందని ఆయన ఎందరో మహనీయులు త్యాగఫలితమే ఈ వర్గీకరణ విజయానికి పునాది అని కొనియా డారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మొలబంటి సుధాకర్ మాదిగ, ఎంఎస్పీ ఎమ్మా ర్పీఎస్ నాయకులు గొల్లపల్లి చిన్న పెంచలయ్య, పందిటి రాజేంద్ర, అమ్మనబ్రోలు నాగేష్, అంకిపెద్దయ్య, చెంచల రాకేష్, మాతంగి పెంచలయ్య, అంకి వెంకటేష్, గంగపట్ల మురళి, కొమ్ము పెంచలరావు, మాతంగి నర్సయ్య, దండు చిన్న మస్తాన్, యడ్లబాబు, ఎం.రాజశేఖర్, ఎం.కిశోర్ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సం ఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెత్త నుండి సంపద తయారీపై శిక్షణ

**బిట్రగుంట మార్చి 1ప్రభాతవార్త** బోగోలు లోకల్ ట్రైనింగ్ సెంటర్ (ఎల్‌టిసి) నందు గృహాలనుండి చెత్తను సేకరించుట, తడి చెత్త, పొడి చెత్త వేరుచేయుట, నాడెప్ తొట్లలో కంపోస్టు తయారీ, వర్మీ కంపోస్టు తయారీ, పశుపక్ష్యాదుల దహనవాటిక నిర్వహణతో పాటుగా గ్రీనరీ పెంచే విధానం గురించి డిపిఆర్‌సి ద్వారా హాజరైన డిఆర్‌పి శ్రీనివాసులురెడ్డి శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండలం విస్తరణ అధికారి శ్రీ షేక్ నయూమ్ తాజ్ హసన్, బోగోలు పంచాయతీ కార్యదర్శి షేక్ అబ్దుల్ జహీర్, పంచాయతీ కార్యదర్శులు, గ్రీన్ అంబాసిడర్స్, గ్రీన్ గార్డ్స్, బోగోలు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

